స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 71 | గురువారం, 30 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 71 | THURSDAY, JULY 30, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభం

• డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2 లో..

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు

# లోక్‌సభ ఆమోదం



• వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం • విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం • పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్ • బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదా • పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ • రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం • తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు • ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ • పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు • యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు







న్యూఢిల్లీ: వాడీవేడీ చర్చలు..విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి మిగతా 2లో..

## రాజ్యసభలో వందేమాతరం

• గేయానికి మరింత చట్టబద్దత • ఉల్లంఘించండం శిక్షార్హం • విపక్ష సభ్యుల నిరసనల మధ్య బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ: జాతీయ గేయం వందే మాతరంపై బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24న ప్రవేశపెట్టారు. వందేమాతరాన్ని అవమానించినా, ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందే మాతరం బిల్లులో మిగతా 2లో..

## తెలంగాణలో పోలీస్

# కొలువుల జాతర

## 4 నోటిఫికేషన్లు.. 7,437 ఉద్యోగాలు

• భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన పోలీసు నియామక మండలి • సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, ఫైర్, జైళ్ల శాఖలో పోస్టుల భర్తీకి పచ్చజెండా • త్వరలో ఆన్‌లైన్ దరఖాస్తు తేదీల వెల్లడి

హైదరాబాద్, జులై 29 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ మేరకు పోలీస్‌శాఖలో సివిల్, ఏఆర్, స్పెషల్ పోలీసు, ఫైర్, జైళ్లశాఖలో పలు ఖాళీల భర్తీకి సంబంధించి 7,437 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. త్వరలో దరఖాస్తు తేదీలను ప్రకటిస్తామని పోలీసు నియామక మండలి తెలిపింది. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపింది. వివరాలకు tgprb.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని నియామక మండలి తెలిపింది. త్వరలో దరఖాస్తు తేదీలు ప్రకటిస్తామన్న పోలీసు నియామక మండలి

### ఏయే విభాగాల్లో ఎన్ని ఉద్యోగాలు

ఎస్ఐ(సివిల్) – 148
ఎస్ఐ(ఏఆర్)–14
టీజీఎస్‌పీ ఎస్ఐ – 12
ఎస్‌ఏఆర్‌సీపీఎల్ ఎస్ఐ –3
ఎస్ఐ (ఫింగర్ ప్రింట్ బ్యూరో) – 23 పోస్టులు

### కానిస్టేబుల్ :

ఎస్ఐ ఉద్యోగాలతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి కాడా పోలీసు నియమాక మండలి నోటిపికేషన్ జారీ చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

కానిస్టేబుల్ (సివిల్) – 3,697
కానిస్టేబుల్ ఏఆర్ –1052
పీటీవో కానిస్టేబుల్ – 20
కానిస్టేబుల్ మెకానిక్ –7
స్పెషల్ పోలీస్ (ఎస్ఐ) –44
కానిస్టేబుల్ –1,038

### ఫైర్ విభాగంలో :

స్టేషన్ ఫైర్ ఆఫీసర్ –39,
ఫైర్ ఫైటర్ – 751 పోస్టులు
డిప్యూటీ జైలర్ (మెన్) – 14
డిప్యూటీ జైలర్ (మహిళ) – ఒక పోస్టు
వార్డర్ (మేల్) – 196
వార్డర్ (మహిళ) – 12 పోస్టులు



2 లో..

## పాలమూరు, సీతమ్మ సాగర్‌కు

# లైన్ క్లియర్

• పర్యావరణ అనుమతులకు మార్గం సుగమం • 2017 మినహాయింపు నోటిఫికేషన్ చెల్లుబాటుకు సుప్రీం ఓకే • పనులు ప్రారంభించిన తరువాత అనుమతులు పొందవచ్చు • స్పష్టం చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం • మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల హర్షం

## వ్యవస్థల్ని నాశనం చేయటమే

# జగన్ లక్ష్యం



• గొడ్డలి పార్టీ నేతది నేరచరిత్ర • అందులో చేరిన వారంతా నేర చరితులే • సాక్ష్యాలను తారుమారు చేసిన వ్యక్తికి పరామర్శలా • ఏం మెజేస్ ఇద్దామని పరామర్శలకు వెళతారు • జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు

అమరావతి, జులై29 (వార్త వేదిక సూర్య):

వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కానీ వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ అధినేత ఉన్నారంటూ వైఎస్ జగన్‌పై ఆయన మండిపడ్డారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై వారు చర్చించారు. శ్రీకాకుళం జైలులో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజును గురువారం మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించనున్నారనే విషయాన్ని సీఎం దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. వ్యవస్థల నిర్మాణం చేసే వాళ్లు చట్టాలను గౌరవిస్తూ వాటికి లోబడి నడుచుకుంటారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కానీ గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదన్నారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలి చేద్దామనుకున్న వారిని పరామర్శించడం ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇస్తారంటూ వైసీపీ అధినేత తీరును ఎండగట్టారు. గతంలో కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం అతడిని ఆసుపత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా మిగతా 2లో..






ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన

# ప్రాధాన్యం

• మానవ, ఏనుగు సంఘర్షణలకు శాస్త్రీయ పరిష్కారంగా గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్ • ఆధునిక సాంకేతికతతో మన్యంలో అటవీ ఏనుగుల సమస్యకు పరిష్కారం • రైతుల పంటలు, ప్రజల ప్రాణాలకు రక్షణకు కీలక ముందడుగు • గుచ్చిమి కుంకీ ఏనుగుల శిబిరాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన డిప్యూటీ సిఎం పవన్

2 లో..

## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు

# సిగ్గుచేటు



• వారి హయాంలోనే కట్టడం.. కూలడం చూశాం • దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు • ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం • మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన విడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో విడియాతో మాట్లాడుతూ తెలిపారు. మడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత మిగతా 2లో..

## దేవాదాయ శాఖలో మరోసారి

# పదోన్నతుల పండుగ

• 48మంది ఉద్యోగులకు ఈవోలుగా పదోన్నతి • ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనం • ఉద్యోగుల హక్కులను కాపాడటంలో ముందుంటాం • దేవాదాయశాఖ ప్రతిష్టను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే చర్య • ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు, రివార్డులు • దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ (ఆడిటోరియం వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, మిగతా 2లో..





## పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

• ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):

సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బుధవారం పరామర్శించారు. మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 71 | గురువారం 30 జులై, 2026

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3‘5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది. అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5‘10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సంద ర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబం ధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్ కు అవగాహన లేదని, ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాం టీ‘పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్య వహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావి స్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వా లని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేట ప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాల ని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.



## బిల్లుపై వాడీవేడీ చర్చ

న్యూఢిల్లీ : లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆరఎసఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు. వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే ఢిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి. మర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు నాతో చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని బాధపడ్డారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ ప్రసంగంపై భాజపా ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆరఎసఎస్. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆరఎసఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూ ఆరఎసఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇకపోతే పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రం మర్ఖంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. ఇడియట్స్ అనే పదాన్ని రాహుల్ వాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు.బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. 'నేను ఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజ్యసభలో వందేమాతరం

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్‘ 1971లో సవరణలు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం జాతీయ గీతమైన జనగణమనకు ఉన్న చట్టపరమైన రక్షణను వందేమాతరానికీ వర్తింపజేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బిల్లుపై సభలో చర్చ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేత లు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఇటీవల ఢిల్లీలో విద్యార్థు లపై పోలీసులు బలప్రయోగం చేశారని... దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభకు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చలో పాల్గొనాలని సభ్యులను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ పదే పదే కోరినప్పటికీ ఆందోళనలు విరమించలేదు. కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలె బిల్లుపై మాట్లాడు తున్న సమయంలో ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వందేమాతరాన్ని అవమానించడాన్ని నేరంగా పరిగ ణించి, దోషులకు గరిష్ఠంగా మడేళ్ల జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో నిబంధనలు రూపొందించారు.

## ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం

అమరావతి, జులై 29 (వార్త వేదిక సూర్య):

ప్రకృతి మనకు చెందినది కాదు... మనమే ప్రకృతికి చెందినవాళ్లం. అందుకే ప్రకృతితో సామరస్యంగా జీవించాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ఉన్నప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుంది. ప్రజల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణపైనా ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అదే దృక్పథంతో మానవ, ఏనుగు సంఘర్షణలను తగ్గించడానికి గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామ'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం గుచ్చిమిలో ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల శిబిరాన్ని పవన్ కళ్యాణ్ బుధవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. అడవి ఏనుగుల సంచారాన్ని సమర్థవంతంగా నియంత్రించడం, ప్రజల ప్రాణాలు, రైతుల పంటలను రక్షించడం, దశాబ్దాల నుంచి ఉన్న మానవ?ఏనుగు సంఘర్షణను నివారించడమే లక్ష్యంగా ఈ శిబిరం పని చేయనుంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు గ్రామాల్లోకి ప్రవేశించడం, రైతుల పంటలను ధ్వంసం చేయడం, ప్రజలు రాత్రివేళ భయాందోళనల మధ్య జీవించడం వంటి సమస్యలు పార్వతీపురం మన్యం జిల్లాలో చాలా కాలంగా కొనసాగుతున్నాయి. ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్నప్పుడు పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, కొంత మంది స్థానిక ప్రజలు సమస్యను నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ప్రభుత్వ బాధ్యతగా భావించి గుచ్చిమి ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేశాం. ఉత్తరాంధ్రలో మానవ, ఏనుగు సంఘర్షణల నివారణలో ఈ కేంద్రం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. గతంలో పలమనేరు ప్రాంతంలో చేపట్టిన క్లిష్టమైన ఆపరేషన్లలో కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యుతో పాటు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థంగా పని చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా మానవ?ఏనుగు సంఘర్షణల కారణంగా సంభవించే మరణాలను 70 శాతానికి పైగా తగ్గించడంతోపాటు, పంట నష్టాలను కూడా గణనీయంగా తగ్గించగలిగారు. అదే విజయాన్ని ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మనుషులు, ఏనుగులు మధ్య సామరస్య సహజీవనానికి వేదికగా ఈ గుచ్చిమి ఏనుగుల క్యాంప్ నిలవాలనే ఆశతో దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నాను. కర్ణాటక ప్రజలు, ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలుపార్వతీపురం జిల్లాలో ఈ రోజు మనం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామంటే దానికి ప్రధాన కారణం కర్ణాటక ప్రభుత్వం, అక్కడి ప్రజలు అందించిన సహకారం. మన విజ్ఞప్తిని గౌరవించి, ఎంతో ఆప్యాయతతో నాలుగు కుంకీ ఏనుగులను మన రాష్టానికి పంపించడం వారి గొప్ప మనసుకు, స్నేహభావానికి నిదర్శనం. ఏనుగులను ఇవ్వడం అనేది సంపద ఇచ్చినట్లు అక్కడ ప్రజలు భావిస్తారు. అయినా తెలుగు ప్రజల రక్షణ కోసం ప్రేమతో కుంకీ ఏనుగులను మన రాష్టానికి పంపించిన కర్ణాటక ప్రభుత్వం, ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి డి కె శివకుమార్ కి, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, అప్పటి అటవీశాఖ మంత్రి, ప్రస్తుత పంచాయతీరాజ్ గ్రావిణాభివృద్ధి శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. వారి సహకారం, స్నేహభావం రెండు రాష్టాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత పెంచాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, శాసన సభ విప్ తోయక జగదీశ్వరి, అటవీ పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నందిని సలారియా, విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐ.కె.వి.రాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి, పార్వతీపురం మన్యం జిల్లా అటవీ అధికారి ప్రసూన పాల్గొన్నారు.



# పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రికి చేరుకున్న ఆమె, పెద్ది సుదర్శన్ రెడ్డికి అందుతున్న వైద్య చికిత్స, ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యుత్తమ వైద్యం అందించాలని వైద్యులను కోరడంతో పాటు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి భార్యతో పాటు కుటుంబ సభ్యులను కలిసిన కల్వకుంట్ల కవిత వారికి ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో అధైర్యపడవద్దని, పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వర్గాలు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వివరించినట్లు సమాచారం. ఆయన ఆరోగ్యంపై పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తుండగా, త్వరగా కోలుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రార్థనలు కొనసాగుతున్నాయి. కల్వకుంట్ల కవిత పరామర్శతో కుటుంబ సభ్యులకు మరింత ధైర్యం లభించిందని పార్టీ నాయకులు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభం

హైదరాబాద్, జులై 29 (వార్తా వేదిక సూర్య):

భారత ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ఓటు హక్కే మూలస్తంభమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, ఏఐసీసీ కార్యదర్శి వంశీచందర్ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో ప్రధానంగా ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, రానున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలపై విస్తృతంగా చర్చించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నారని, వారి పనితీరును ఏఐసీసీ అభినందించిందని పేర్కొన్నారు. మిగిలిన ఓటరు నమోదు ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేసి అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# పాలమూరు, సీతమ్మ సాగర్‌కు లైన్ క్లియర్

న్యూఢిల్లీ: తెలంగాణలోని పాలమరు‘రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

# కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

(మొదటి పేజీ తరువాయి)

త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆరఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ‘లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎసఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎసఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎసఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సవిక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎసఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

# వ్యవస్థల్ని నాశనం చేయటమే జగన్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గొడ్డలి పార్టీ అధినేత కు లేదని అన్నారు. పుట్టిన రోజులకు గొడ్ల ళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింసా ప్రవృత్తి ఆ పార్టీదని ఆయన అభివర్ణించారు. నేరాల నియంత్రణకు 2014‘19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 15 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే 2019 –24 మధ్య వాటికి మెయింటైనెన్స్ లేకపోవడంతో అవి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీ రిన వెంటనే.. వాటన్నింటినీ పునరుద్ధరించ టంతో నేరస్తుల్ని సాక్ష్యాలతో సహా పట్టు కోగలుగుతున్నామని వివరించారు. రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ చనిపోతే.. దానిని హత్యగా చిత్రీకరించి రాజకీయంగా ప్రభుత్వంపై బురద చల్లాలని చూశా రని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సీసీ టీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోక ముడిచారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి.. దానిని ఎదుటి వారిపై రుద్దాలని చూస్తారని వ్యాఖ్యానించారు. ఆలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్తుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించడమే గొడ్డలి పార్టీ పనిగా పెట్టుకుంది‘ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక బృందం భేటీ

అమరావతి, జులై 29 (వార్త వేదిక సూర్య):

ఏపీ సీఎం చంద్రబాబుతో తైవాన్ పారిశ్రామిక ప్రతినిధుల బృందం భేటీ అయింది. రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో తైవాన్‌కు చెందిన డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్ క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, షెంగ్ హుయ్ టెక్ తదితర అంతర్జాతీయ స్థాయి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, ఎయిర్‌పోర్టులు, రైలు, రోడ్డు మార్గాల పటిష్ఠమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్ తదితర అంశాలను తైవాన్ బృందానికి సీఎం వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమి కండక్టర్లు, ఐటీ, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్ సహా ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వారికి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు జారీ చేయటంతో పాటు పూర్తిస్థాయి ప్రోత్సాహాన్ని అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు.

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ గారి చేతులు విదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ గారు అందించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్‌జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప‘లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో రానున్న పుష్కరాలు చేపడతామని మంత్రి సురేఖ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖలో సంస్కరణల యుగానికి శ్రీకారం చుట్టామని, నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తూ, దేవాదాయశాఖను మరో స్థాయిలో నిలబెట్టేలా కార్యక్రమాలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి కొండా సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# ఎక్కడపడితే అక్కడ చెత్త వెయ్యకుండా చర్యలు తీసుకోండి

### బిజెపి నాయకుడు విక్రం రెడ్డి



**మొయినాబాద్ మున్సిపాలిటీ, జూలై 29 (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు మహిళా ప్రాంగణం శివ సాయి ఇంటర్నేషనల్ పాఠశాలకు వెళ్లే మార్గంలో ముఖ్యంగా ఇంద్రారెడ్డి కాలనీ సమీపంలో కాలనీవాసులు ఎక్కడపడితే అక్కడ చెత్తవేయడం జరుగుతుంది.బీజేపీ నాయకుడు బండారి విక్రమ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆ ఏరియా మొత్తం దుర్వాసనతో పాటు రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. కావున మున్సిపాలిటీ అధికారులు అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి ఇంద్రారెడ్డి కాలనీ మహిళా ప్రాంగణం శివ సాయి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రధాన రహదారిపై చెత్తకుప్పలను తొలగించండి చెత్తను వెంటనే తొలగించాలని కోరుతూ స్థానిక ప్రజలు తీవ్ర దుర్వాసన తో రోగాల బారిన పడే అవకాశం ఉందని చెత్త తీయకపోవడంతో చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోవడంవలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వెంట వెంటనే చెత్తను తొలగించకపోవడం వలన దోమలు అధికమయ్యాయని మలేరియా ,డెంగ్యూ లాంటి అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అంటు వ్యాధులకు తోడు చెత్తదుర్గంధంతో స్థానికంగా నివసించే ప్రజలు వాహనదారుల తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలం సీజన్లో అంటూ వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉన్నందున అధికారులు ముందు జాగ్రత్తగా ఇక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించి అంటువ్యాధులు సోకకుండా కాపాడాలని చూడాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు



## ఘనంగా కిస్మత్‌పూర్ సాయి గణపతి ఆలయంలో భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

**రాజేంద్రనగర్,జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**
ంగురు పౌర్ణమి సందర్భంగా కిస్మత్‌పూర్ పరిధిలోని సాయిబాబా నగర్ కాలనీలో ఉన్న శ్రీ సాయి గణపతి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని . ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు, భక్తులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకమ్మ కథలకే పరిమితమైన మణికొండ కాంగ్రెస్..

### వెలవెలబోతున్న పంచవటి కాలనీ గ్రంథాలయం: బీఆర్ఎస్ విమర్శ

**రాజేంద్రనగర్, జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**



మణికొండ కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమై కేవలం ప్రకటనలు, ఫోటోలకు మాత్రమే పరిమితమవుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజా సేవలో చిత్తశుద్ధి ఉంటే పంచవటి కాలనీలో నిర్లక్ష్యానికి గురైన గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలని వారు సూచించారు. బుధవారం పంచవటి కాలనీ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు జాబితా సవరణ సహాయ శిబిరంలో స్థానిక బూత్ లెవల్ అధికారులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సేవలు అందించారు. ఓటరు వివరాల పరిశీలన, ఎన్యూమరేషన్ ఫారాల పూరణ, 2002 నాటి ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సహకారం అందించినట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును పరిరక్షించుకోవాలంటే ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలని, ఓటరు వివరాలను నవీకరించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాల, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, సుమనలిని, బొడ్డు శ్రీధర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చాలు... దుర్గానగర్‌లో మురుగునీటి మయం

### - వరద నీరు వెళ్లక కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి

**రాజేంద్రనగర్, జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**



చినుకు పడితే చాలు దుర్గానగర్‌లోని టీజీఆర్ హాస్పిటల్ గల్లీ నుంచి మూడో లెఫ్ట్ గల్లీ వరకు వరద నీరు నిలిచిపోవడంతో కాలనీ మొత్తం దుర్గంధ భరితంగా మారుతోంది. వర్షపు నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో మురుగునీరు వీధుల్లోకి చేరి, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ వీధిలో నివసించే ప్రజలు మురుగు నీటిలో నుంచే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. దుర్వాసనతో పాటు దోమలు, అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి వరద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి మహేష్‌కు ఘన సన్మానం

**రాజేంద్రనగర్, జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**



భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి మహేష్‌ను రాజేంద్రనగర్ అసెంబ్లీ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ గణేష్ ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు చేస్తున్న సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సమితి సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## గగన్‌పహాడ్ షిరిడి సాయి మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**రాజేంద్రనగర్, జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**
గగన్‌పహాడ్ నేషనల్ హైవే సమీపంలోని షిరిడి సాయి మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దత్త సాయికి పంచామృత అభిషేకం, హోమం, ప్రత్యేక హారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, టి. శ్రీరాములు, సత్తిరెడ్డి, హనుమాన్ జి, టి. శ్రీశైలం, అమిత్ కుమార్, నాగరాజు, శ్యాంసుందర్, రాజు, పాండు, విష్ణు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐఆర్‌పై రాజేంద్రనగర్‌లో సమీక్ష




### ఓటర్ల డిజిటలీకరణ వేగవంతం చేయాలని సూచన

**రాజేంద్రనగర్, జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**
కిస్మత్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లక్ష్మీగూడ, మైలార్ దేవులపల్లి, కాటేదాన్, గగన్‌పహాడ్, శాస్త్రిపురం, బుద్వేల్ ప్రాంతాలకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియపై జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ వివరాలు వెల్లడించారు. 86 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1,07,441 మంది ఓటర్లు ఉన్నారని, ఇప్పటివరకు 53,264 మంది ఓటర్ల వివరాల డిజిటలీకరణ పూర్తయిందని తెలిపారు. ఇంకా 47,714 మంది ఓటర్ల వివరాలు డిజిటలీకరణ చేయాల్సి ఉందని, వాటి వివరాలను రాజకీయ పార్టీల నాయకులకు అందజేసినట్లు వెల్లడించారు. అర్హులైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిచేసి వెంటనే బీఎల్‌వోలకు అందించాలని అధికారులు కోరారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశంపై కూడా సమావేశంలో చర్చించారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య, సరికొండ దుర్గేష్, నాగేష్, విజయ్, రవీందర్, వీర్లపల్లి నవీన్ కుమార్ (డివిజన్ వైస్ ప్రెసిడెంట్) పాల్గొన్నారు.

## బుద్వేల్ హైకోర్టు నిర్మాణ పనుల వద్ద కార్మికుడు అదృశ్యం

### - రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

**రాజేంద్రనగర్, జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్‌లో హైకోర్టు నూతన భవన నిర్మాణ పనుల వద్ద పనిచేస్తున్న ఓ కార్మికుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రానికి చెందిన మురళి మహానడియా (41), దశరథ్ మహానడియా కుమారుడు, కూలీగా పనిచేస్తున్నాడు. బుద్వేల్‌లోని హైకోర్టు నిర్మాణ ప్రాంగణం నుంచి అతను కనిపించ కుండా పోయినట్లు సమాచారం.అదృశ్యమైన కార్మికుడి ఆచూకీ తెలిసిన వారు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# ఘనంగా దత్తాత్రేయ కాలనీలో గురుపౌర్ణమి వేడుకలు

**కూకట్ పల్లి, జూలై 29 (వార్త వేదిక సూర్య):**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధి దత్తాత్రేయ కాలనీలోని శ్రీషిరిడీ సాయిబాబా దేవస్థానంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి భక్తులు క్యూ లైన్ లో నిలబడి స్వామివారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పంతులు శ్రీధర్ వేద వేదమంత్రచరణలు చదువుతూ స్వామి వారి ఆశీర్వాదాలు అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా టెంపుల్ నిర్వాహకులు అని ఏర్పాట్లు చేశారు. ఉ॥ గం.05-15ని.లకు కాకడ హారతి, 06-00 గం.లకు శ్రీషిరిడి సాయిబాబా కు పంచామృత, రసపంచామృత, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమం, ఉ॥ గం. 08-30 ని.లకు మహా అలంకరణ ధూప దీప మహా నైవేద్యం, ఉ॥ గం.09-00 లకు మహా మంగళ హారతి, అనంతరము భక్తులకు దర్శనం ఆశీర్వాదం, తీర్థప్రసాద అందించారు. మ॥ గం.12-00 లకు మధ్యాహ్న హారతి అనంతరం 12-30 ని॥లకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ కాలనీ అధ్యక్షుడు నాగభూషణం, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



## గురు పౌర్ణమి సందర్భంగా ఫతే నగర్ లో పలు సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



బాలానగర్, జూలై 29 (వార్త వేదిక సూర్య):

గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫతే నగర్ డివిజన్ పరిధిలోని వివిధ సాయిబాబా దేవాలయాలను మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులతో కలిసి సాయిబాబాకు అభిషేకం,పాదపూజ, అర్చనలు చేసి, గురువుల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గురువు యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పే పవిత్రమైన రోజు గురు పౌర్ణమి. సాయిబాబా చూపిన సర్వ మానవ సేవ, సహనం, సమానత్వ సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి. తెనాలి డివిజన్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలని బాబా వారిని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయాలను రంగురంగుల పూలతో అలంకరించి, ప్రత్యేక హారతులు, భజనలతో వాతావరణం భక్తిమయంగా మారింది.శ్రీఈ కార్యక్రమంలో కంచి బిక్షపతి,సుదర్శన్,వెంకటేష్,కరుణాకర్ సాంబ శివ రెడ్డి,సురేందర్ నాయుడు,కిరణ్ గోపాల్ పాల్గొనారు.




## "నేటి ధృవీకరణ..రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ."

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

**సికింద్రాబాద్, జూలై 29(వార్త వేదిక సూర్య)**
"నేటి ధృవీకరణ..రేపటి ప్రజాస్వామ్య పరిరక్షణ."అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలోని కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ) లు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తూ కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు సవరణలు, మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు వంటి ప్రక్రియలను చేపడుతున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ మాట్లాడుతూ...అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలోని వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన మార్పులు చేయించుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమగ్రంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, ఉండేంటి, సచిన్, శీలం సాయి యాదవ్, రాజేష్, పాక సాయి, మస్తాన్ బాబా, బేగారి తుకారాం, యదా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ సందర్భంగా ఆధ్యాత్మిక వేడుకలు

**సికింద్రాబాద్, జూలై 29(వార్త వేదిక సూర్య)**



గురు పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని వారాసిగూడలోని పూనమ్ చంద్, ఓంప్రకాశ్ ఉపాధ్యాయ్ నివాసంలో గురు మహారాజ్‌కు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు గురువుల ఆశీస్సులు తీసుకుని సమాజంలో ధర్మం, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని సంకల్పించారు. ఈ సందర్భంగా గురువు జ్ఞానానికి ప్రతీక అని, జీవితానికి సరైన మార్గాన్ని చూపించే దైవ స్వరూపమే గురువని భక్తులు పేర్కొన్నారు. అనంతరం గురు మహారాజ్‌కు హారతులు సమర్పించి, భజనలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓంప్రకాశ్ ఉపాధ్యాయ్, గజానంద్ ఉపాధ్యాయ్, గౌతమ్ ఉపాధ్యాయ్, లఖన్ కొలారియా, కమల్ కొలారియా, సిద్ధార్థ్ ఉపాధ్యాయ్, ఋషభ్ ఉపాధ్యాయ్, శ్యామ్ కొలారియా, ఖుషి ఉపాధ్యాయ్ తదితర భక్తులు పాల్గొని గురు పూర్ణిమ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## మున్సిపల్ అధ్యక్ష పదవి బీసీలకే ఇవ్వాలి

### మండల బీ ఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ నరసింహ గౌడ్ డిమాండ్

**మొయినాబాద్ జూలై 29(వార్త వేదిక సూర్య ):**




మొయినాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్య క్ష పదవిని ఈసారి బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి కేటాయించాలని నేను 2013నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో మొయినాబాద్ మండల జనరల్ సెక్రెటరీ గా ఉంటున్నాను మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయాను కనుక అధిష్టానం నన్ను గుర్తించి నాకు అధ్యక్ష పదవి ఇవ్వాలని మనస్పూర్తిగా అధిష్టానాన్ని కోరుకుంటున్నానువ ండల బీ ఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ నరసింహ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పార్టీ అధ్యక్ష పదవిని గతంలో మూడుసార్లు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి అప్ప గించారని వచ్చే ఎన్నికల్లో బీసీలకే ఇవ్వాలని కోరారు తాను కూడా మున్సిపల్ అధ్యక్ష పదవి రేసులో ఉన్నానని, పార్టీని నమ్ముకుని సంవత్సరాలుగా పనిచేస్తున్నానని అధిష్టానం గుర్తించి ఇవ్వాలని కోరారు

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**రాజేంద్రనగర్, జులై 29 ( వార్త వేదిక సూర్య )**



విద్యార్థుల భవిష్యత్తుకు చేయూతనిచ్చే లక్ష్యంతో హైదరాబాద్ మార్వాడీ యువ్ మంచ్ ఆధ్వర్యంలో శివరాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న సుమారు 200 మంది పేదవిద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారికి సరైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. చదువే జీవితాన్ని మార్చే శక్తి.. ప్రతి విద్యార్థి పెద్ద కలలు కనాలి, వాటిని నిజం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయాలి అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. హైదరాబాద్ మార్వాడీ యువ్ మంచ్ ప్రతినిధులు మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 71
గురువారం
30, జులై 2026




## కుట్టు మిషన్లు, కుట్టు మెటీరియల్స్ పంపిణీ

నల్లగొండ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ లోని హిమగిరి కాలనీలో ఉన్న శిక్షణా కేంద్రం లో, యూత్ ఫర్ సేవా, సర్వీస్‌నౌ సంస్థల సంయుక్త ఆధ్వర్యం లో గడిచిన ఆరు నెలలుగా మహిళలకు నిర్వహించిన ఉపాధి శిక్షణా కార్యక్రమంలో భాగంగా, ఐదో బ్యాచ్‌కు చెందిన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు సర్వీస్‌నౌ సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు, కుట్టు మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చాప్టర్ అడ్వైజరీ మెంబర్లు సుధారాణి, భరద్వాజ్, యూత్ ఫర్ సేవా సి.ఎస్.ఆర్ మేనేజర్ ప్రవీణ్ సింగ్, లైవ్లీహుడ్ మేనేజర్ విశ్వతేజ, జిల్లా కోఆర్డినేటర్ నాగేందర్, ఉపాధి శిక్షకురాలు నాగమణి పాల్గొని లబ్ధిదారులకు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని, స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశంతోనే ఈ ఆరు నెలల ప్రత్యేక శిక్షణను అందించడం జరిగిందని తెలిపారు. నేర్చుకున్న ఈ నైపుణ్యం ద్వారా సొంతంగా ఉపాధి పొందుతూ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని లబ్ధిదారులను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, యూత్ ఫర్ సేవా వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రముఖ యోగ గురువు రాపోలు వెంకటేశ్వర్లుకు ఘన సత్కారం

నల్లగొండ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య )



గురు పూర్ణిమ సందర్భంగా నిత్య యోగ సాధకుల ఆధ్వర్యంలో నల్లగొండ బీజేపీ కార్యాలయంలో గత 8 ఏండ్లుగా ఉచితంగా నిత్య యోగ సాధనను అందిస్తూ వందలాది మందికి ఆరోగ్య అవగాహన కల్పిస్తున్న ప్రముఖ యోగ గురువు రాపోలు వెంకటేశ్వర్లు గారిని శాలువా కప్పి, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యోగ సాధకులు మాట్లాడుతూ, యోగను ప్రజల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు గురువు రాపోలు వెంకటేశ్వర్లు గారు గత 8 ఏళ్లుగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రతిరోజూ ఉచితంగా యోగ శిక్షణ అందించడం అభినందనీయమని కొనియాడారు. ఆయన సేవలు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. గురువుగారు కూడా యోగ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ ఇన్‌స్ట్రక్టర్ నరేందర్, నిత్య యోగ సాధకులు పిల్లి రామరాజు, చింత శివరామకృష్ణ, వనమ శ్రవణ్, గార్లపాటి శేఖర్, పోగుల రమేష్, కారింగు శ్రీనివాస్, ఆర్. ఆకాష్, రామలింగయ్య, వెంకట్ రెడ్డి, ప్రకాష్, కారింగు వెంకన్న, కుషల్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులను పక్కగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్

నల్లగొండ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య )



రెవెన్యూ రికార్డులను పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చందంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని దేవరకొండ ఆర్డిఓ బి. పద్మ ప్రియతో కలిసి సందర్శించి తహసిల్దార్ సత్యనారాయణ, సిబ్బందితో రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ఇటీవల చేపట్టిన భూముల రీ సర్వే, అటవీ భూములు, రెవెన్యూ భూములు, సాధారణ సర్వే లో సమస్యలు, తదితర అంశాలపై గ్రామాల వారిగా ఆర్డిఓ, తహసిల్దారుతో సమీక్షించారు. ప్రభుత్వ భూముల సర్వే సమయంలో పరిశీలన పక్కగా జరగాలని, ముఖ్యంగా అటవీభవములు, రెవిన్యూ భూములు ,ప్రభుత్వ భూముల సర్వే సమయంలో క్షేత్రస్థాయికి వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని బొల్లారం పట్టి, అచ్చంపేట పట్టీలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ రెండు గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను స్పష్టత వచ్చే విధంగా రూపొందించాలని చెప్పారు. వారం, పది రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాలలో భూ రికార్డుల లో స్పష్టత తీసుకురావాలని తహసిల్దారును ఆదేశించారు. ఇందుకు గాను ప్రతిరోజు కనీసం 3 నుండి 4 గంటలు ఈ అంశంపై పనిచేయాలని ఆదేశించారు. భూముల రీ-సర్వే సందర్భంగా తలెత్తుతున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలో భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, రీ - సర్వే అంశాలను ఆర్డిఓ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పొగిళ్ళకు సంబంధించి రికార్డులను ఇదివరకే పరిశీలించినందున వచ్చినఅభ్యంతరాలను పరిశీంచి పొగిళ్ల రికార్డులను కూడా సిద్ధం చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### రైతులు ఆరు తడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య )

ఎల్ నినో దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ,అలాగే రైతులు ఆరు తడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్, చందంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా భూగర్భ జలాలు పెరిగే అవకాశం లేదని,ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు తాగునీటిని జాగ్రత్తగా పర్యవేక్షించాలని,సక్రమ నీటి సరఫరా తోపాటు, ప్రస్తుతం ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేలా చూడాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఆరుతడి పంటల పై అవగాహన కల్పించాలని, కందులు, కూరగాయలు ,కీర దోస వంటి పంటలు సాగు చేసుకునేందుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. ఎట్టి పరిస్థితిలో భూములు పడావుగా ఉంచవద్దని, ఆరుతడి పంటలు వేసుకునేందుకు ఎంత విత్తనం కావాలన్నా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రైతులు యూరియా తక్కువగా వాడేలా చూడాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. వి బి జి రామ్ జీ కింద గ్రామాల వారిగా అవసరమైన అన్ని పనులను చేపట్టాలని, జలసిరి కింద నీటి సంరక్షణ నిర్మాణాలు, కమ్యూనిటీ సోక్ పిట్స్ చేపట్టాలన్నారు. వి-బి జి రాం -జీ కింద అన్ని గ్రామపంచాయతీలలో పనులు ఉండేలా చూడాలని చెప్పారు. ఊట కుంటలు, చెరువులలో పూడికతీత, గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నిర్మాణం, అంగన్వాడీ నిర్మాణం, సోక్ పిట్లు, సోలార్ లైట్ల వంటి పనులకు అంచనాలు రూపొందించి మంజూరు ఇవ్వాలని ఆదేదించారు.ప్రతి గ్రామపంచాయతీలో అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలన్నారు . అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో భాగంగా మండలంలో వివిధ గ్రామాలలో వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను పునరుద్ధరించాలని, అంగన్వాడీ పనులు, గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మండలంలో రెండవ విడత మంజూరైన ఇళ్ల నిర్మాణానికి గుడిసెల పరిశీలన కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి విడతలో నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించి చెల్లింపులు ఆపవద్దని, అలాగే పెండింగ్లో ఉన్న పనులను కొనసాగించాలని అన్నారు. ప్రస్తుతం ముసురుతో కూడిన వర్షం పడుతున్నందున వనమహోత్సవం కింద మొక్కలు నాటాలని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. గువ్వలగుట్టలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుపై శ్రద్ధ తీసుకోవాలని ఆర్డిఓ పద్మ ప్రియను కలెక్టర్ ఆదేశించారు. దేవరకొండ ఆర్ డి ఓ బి పద్మప్రియ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

### నర్సిరెడ్డిగూడెం బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు

# చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్లగొండ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య )

శివన్న గూడెం రిజర్వాయర్ లో ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందించేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అయన మర్రిగూడ మండలం, శివన్న గూడెం రిజర్వాయర్ లో ముంపునకు గురై శివన్న గూడెం రిజర్వాయర్ సమీపంలోని ముంపు బాధితులు స్వంతంగా నిర్మించుకున్న గృహాలను పరిశీలించారు.

రిజర్వాయర్ ముంపుకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం చింతపల్లి వద్ద ఇళ్ల స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే 54 మంది ముంపు బాధితులు మాత్రం శివన్న గూడెం వద్ద ఒక ప్రైవేట్ వెంచర్ లో వారి సొంత నిధులతో ఇండ్లు నిర్మించుకొన్నారు. రిజర్వాయర్ ముంపుకు 287 కుటుంబాలు గురికాగా, అందులో 54 మంది స్వంత గృహాలు నిర్మించుకొన్నారని, అధికారులు కలెక్టర్ కు తెలిపారు. చింతపల్లి వద్ద ఇంకా 32 మందికి ప్రభుత్వ ప్లాట్స్ రావాల్సి ఉందని ,అయితే చింత పల్లి వద్ద కేటాయించిన ప్లాట్స్ కి నంబర్ల కేటాయింపు, స్థలాలను భౌతికంగా అప్పగించడంలో ఆలస్యం వల్ల ప్రైవేట్ వెంచర్ లో గృహాలు నిర్మించుకున్నామని ,అందువల్ల తమకు ఇందిరమ్మ గృహాలకు ఇచ్చే మొత్తం 5 లక్షల రూపాయలను ఇవ్వాలని, అలాగే ఆర్ అండ్ ఆర్ సమస్యలను తీర్చాలని,ప్లాట్స్ కు సంబంధించి కోర్టులో పెండింగ్ లో ఉన్న భూమి వివాదం తీర్చాలని, నిర్మించుకొన్న గృహ సముదాయంలో రోడ్లు, టాయిలెట్లతోపాటు, గ్రామానికి బస్సు సౌకర్యం,పబ్లిక్ టాయిలెట్, దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు..ముంపు బాధితుల సమస్యలన్నీ విన్న తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శివన్నగూడెం రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన రైతులు ఇప్పటివరకు ఎంతవరకు చెల్లింపులు చేయడం జరిగిందో అలాగే ఇంకా ఎంత చెల్లించాల్సి ఉన్న వివరాలన్నీ తెలుసుకోవడం జరుగుతుందని, అలాగే ఇటీవలే వచ్చిన కోర్టు ఉత్తర్వుల ప్రకారం వివాదానికి సంబంధించిన భూమి విషయాన్ని 10, 15 రోజుల్లో అవార్డు పూర్తి చేసి తక్కిన వారికి ప్లాట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ,అలాగే గ్రామస్తుల సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. దేవరకొండ ఆర్ డి ఓ శ్రీదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి, మండల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# 'పోలీస్ అక్క' అవగాహన కార్యక్రమం




### మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత

### అడిషనల్ ఎస్పీ రమేష్..

నల్లగొండ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, రక్షణే లక్ష్యంగా షీ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోలీస్ అక్క' కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని గౌతమి ఇంగ్లీష్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులు ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికల భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్ టీజింగ్, అసభ్య ప్రవర్తన, వెంటపడటం (స్టాకింగ్), సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బ్లాక్‌మెయిల్, సైబర్ నేరాలు వంటి ఘటనల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మహిళలు లేదా విద్యార్థినులు ఇటువంటి వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను లేదా షీ టీమ్‌ను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, క్రమశిక్షణ అలవర్చుకోవాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం షీ టీం అధికారులు మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేవలు, అత్యవసర సహాయ నంబర్లు, భరోసా కేంద్రాల సేవలు, సైబర్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా కేంద్రం ఎస్ఐ అమీన్, రూరల్ ఎస్ఐ శివకుమార్, షీ టీం ఎస్.ఐ గౌస్ అధికారులు, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.






## ఆగస్టు 2న మహేశ్వరానికి నీలం మధు ముదిరాజ్ రాక

### శ్రీ మహంకాళీ అమ్మవారి బోనాల ఉత్సవాలకు నీలం మధు ముదిరాజ్ కు ఆహ్వానం పలికిన

### ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్

### మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్దగూటి ఎట్టయ్య

మహేశ్వరం, జూలై 29, వార్త వేదిక సూర్య

ఈనెల 2వ తేదీన ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మహంకాళీ అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజ్ ని మహేశ్వరం ముదిరాజ్ సంఘం ,మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. ఆదివారం నాడు బోనాల ఉత్సవాలు మహేశ్వరంలో అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఈ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మహేశ్వరం ముదిరాజ్ సంఘం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్ద గూటి ఎట్టయ్య,కాకి పరమేష్ , గద్దగూటి మహేందర్, జగన్, మల్లేష్, రాకేష్, యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధం

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, జూలై 29(వార్త వేదిక సూర్య)



ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధమని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పరిధిలోని బిఎల్ఓ అఖిలతో కలిసి పర్యటించి గడప గడపకు తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..ఎన్నికల సంఘం అందిస్తున్న ఈ ప్రత్యేక అవకాశాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవాలని, అవసరమైన మార్పులు వెంటనే చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతుండగా, ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఖచ్చితమైన ఓటరు జాబితా ఉంటేనే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. లలల

## ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా ఆషాఢ మాస ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, జూలై 29(వార్త వేదిక సూర్య)



ఆషాఢ మాసం సందర్భంగా కుమ్మరిగూడలోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో బస్తీ మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోశీడామార్కెట్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. అనంతరం మహిళలు సామూహికంగా అమ్మవారికి శాఖలు సమర్పించి, ఆషాఢ మాస విశిష్టతను ప్రతిబింబించే గోరింటాకు ఆకులను దంచి అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో మహిళలందరూ ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని ఆషాఢ మాస సంప్రదాయాలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి, ఐక్యత మరియు భారతీయ సాంప్రదాయ విలువలను చాటిచెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మహిళా మోర్చా అధ్యక్షురాలు భాగ్య సంగీతతో పాటు కావ్య, వర్ష, మంజు, లక్ష్మిలకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆషాఢ మాసంలో మహిళలు గోరింటాకు ధరించడం శుభప్రదమనే విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. స్థానిక మహిళల భాగస్వామ్యంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో కళకళలాడింది.



# నాగర్‌కర్నూల్



## లక్ష్మిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్

**కొల్లాపూర్ జులై 29 ( వార్తా వేదిక సూర్య ) :**
లక్ష్మిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ, ౘాజు పార్థసారథి, ఉపసర్పంచ్ మురళి, వార్డ్ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో నాణ్యమైన ఇళు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డ్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో భూ బకాసురులు

**కొల్లాపూర్ జులై 29( వార్తా వేదిక సూర్య ) :**
పీజీ హాస్టల్ పక్కల ఉన్న స్థలాన్ని కబ్జా చేసి, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న చోద్యం చూస్తున్న కొల్లాపూర్ అధికార యంత్రాంగం. అయితే తాజా సమాచారం మేరకు ఈ అక్రమ స్థల కట్టడాల విషయంపై రాజకీయ నాయకులు హస్తం ఉందని సమాచారం. ఎందుకంటే కొల్లాపూర్ నియోజక వర్గంలో టౌన్ పరిధిలో గాని ఎక్కడైనా మంత్రికి తెలువకుండా! ఏమి జరగదు కాబట్టి? కచ్చితంగా కొంతమంది భూ బకాసురులు కొల్లాపూర్ పాలమూరు యూనివర్సిటీ పీజీ బాయ్స్ హాస్టల్ పక్కన జరుగుతున్న భూ అక్రమణలు, మరియు అక్రమ కట్టడాలను అరికట్టాలని, అలాంటి వారిపై వెంటనే కఠిన చర్య తీసుకోవాలని, కొల్లాపూర్ అధికార యంత్రంగానికి టౌన్ ప్రజలు విజ్ఞప్తి చేశారులి

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

**నాగర్ కర్నూల్ రూరల్ జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ ఆధ్వర్యంలో బీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుక ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశాబ్దాల మహిళా సంఘాల పోరాటం ఫలితంగా పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినప్పటికీ, ఇప్పటివరకు అమలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.
రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితేనే దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కల్పించి, వారికి రాజకీయ అవకాశాలు ఇవ్వాలని కోరారు.
ప్రధాన డిమాండ్లు
33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టాన్ని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే అమలు చేయాలి,
బిసి, ఎస్సీ, ఎస్టీ లో ఉన్న మహిళలకు ఉప-కోటా కల్పించాలి,రాజకీయ పార్టీలు మహిళలకు ఎక్కువ టికెట్లు ఇవ్వాలి,మహిళల భద్రత, విద్య, ఆరోగ్యానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.
మహిళల హక్కుల కోసం పోరాటం ఆగదని, అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమంలు నిర్వహిస్తామని సిఎచ్ రేణుక హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మహిళలు దాసరి భాగ్యమ్మ పెంట్లవెల్లి శివలీల మేదరి రాములమ్మ ఏదుల కురవమ్మ బొట్కా మంగమ్మ తిక్కటి పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జకాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా సెక్రెటరీ యాదగిరి నియామకం

**నాగర్ కర్నూల్ జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**



మహబూబ్‌నగర్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సెక్రటరీగా బైండ్ల యాదగిరి ని నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు పసుల రాజు హాజరై, నూతనంగా నియమితులైన జిల్లా సెక్రటరీ యాదగిరి కి నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల అధ్యక్షులు అరేళ్ల యాదయ్య , జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, జే యాదయ్య , బొక్కి రాములు, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు ఆంజనేయులు, టౌన్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, చంద్రకిరణ్, శ్రీకాంత్, కిట్టు, జగన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాడూరులో నూతన తహసీల్దార్ కార్యాలయానికి స్థల పరిశీలన

### జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్.

**నాగర్ కర్నూల్ జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూర్ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 644లో ఉన్న ఒక ఎకరం ప్రభుత్వ భూమిని సందర్శించి, కార్యాలయ నిర్మాణానికి అనుకూలత, రవాణా సౌకర్యం, భవిష్యత్ విస్తరణ అవకాశాలు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సమగ్రంగా చర్చించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన పరిపాలనా సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అందులో భాగంగానే ఆధునిక వసతులతో కూడిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తాడూర్ మండల ప్రజలకు అన్ని రెవెన్యూ సేవలు ఒకేచోట, సౌకర్యవంతమైన వాతావరణంలో అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.
కార్యాలయ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలానికి సంబంధించిన



భూ వివరాలు, సాంకేతిక అంశాలు, అవసరమైన నివేదికలను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే ఉన్నతాధికారులకు పంపించాలని, నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.
మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియ అమలుపై తహసీల్దార్‌ను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్నికల జాబితాల డిజిటలైజేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తయిందని తహసీల్దార్ కలెక్టర్‌కు వివరించారు. సంబంధిత రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రక్రియకు సంబంధించిన పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.
అనంతరం తాడూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు.
మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహాయం, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలు ఎక్కడా నిలిచిపోకుండా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో తాడూరు తహసీల్దార్, ఎంపీడీవో, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాడూరు మండలంలోని పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ జులై 29 (వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలో తాడూర్ మండలంలోని పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన విద్య పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు చిన్నారులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన ఆరోగ్యాన్ని పొందేలా అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు.
బుధవారం తాడూరు మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడి విద్యా బోధన, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం, నమోదు వివరాలు, మౌలిక వసతులు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అంశాన్ని స్వయంగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులను ప్రశ్నించి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.
ముందుగా మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ మూడో, నాలుగో, ఐదో తరగతుల గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతూ వారి చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, సమాధానాలు చెప్పే సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలను శ్రద్ధగా వింటూ వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఈరోజు ఉదయం ఇంట్లో ఏమి అల్పాహారం చేసి వచ్చారు ప్రతిరోజూ అల్పాహారం తీసుకుంటున్నారా? అంటూ అడిగి వారి ఆరోగ్య అలవాట్ల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఒక్కో విద్యార్థి పేరు, ఏ గ్రామానికి చెందినవారు, ఏ తరగతి చదువుతున్నారనే వివరాలను అడిగి తెలుసుకుంటూ వారితో ఆత్మీయంగా ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు.
అనంతరం ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడేలా బోధన ఉండాలని సూచించారు. చిన్నారుల వయస్సు, మానసిక స్థాయికి అనుగుణంగా సులభమైన పద్ధతుల్లో బోధన కొనసాగించాలని, ప్రతి విద్యార్థి అర్థం చేసుకునే వరకు ఓర్పుతో బోధించాలని, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించే వినూత్న బోధనా విధానాలను అమలు చేయాలని తెలిపారు.
ఆంగ్ల మాధ్యమ బోధనను సమర్థవంతంగా అమలు చేయాలని, పిల్లలు భయపడకుండా మాట్లాడేలా, చదివేలా ప్రోత్సహించాలని, విద్యార్థుల అభ్యాసంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన పిల్లలకు అదనపు బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.
ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎంతమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి పాఠశాలకు రావాల్సిన అర్హులైన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరారా లేదా అనే విషయాన్ని కూడా ఉపాధ్యాయులను ప్రశ్నించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.
పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని



కూడా కలెక్టర్ పరిశీలించారు. భోజనం పరిశుభ్రంగా, నాణ్యతతో, నిర్ణీత మెనూ ప్రకారం అందించాలని, పిల్లల ఆరోగ్యానికి అవసరమైన అన్ని పోషక విలువలు కలిగిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంటశాల పరిశుభ్రతతో పాటు తాగునీటి సదుపాయం, పాత్రల పరిశుభ్రత విషయంలో కూడా నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.
అనంతరం తాడూరు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడి చిన్నారులతో కొంతసేపు గడిపారు. చిన్నారుల హాజరు, నమోదు వివరాలను తన మొబైల్ ఫోన్‌లోని ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పరిశీలిస్తూ నమోదైన వివరాలు ప్రస్తుతం అంగన్వాడిలో సరైనవేనా అని ధృవీకరించారు. హాజరైన పిల్లల పేర్లు, వయస్సు, నమోదు వివరాలను పరిశీలించి సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు.
పిల్లల ఎదుగుదల నమోదుపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పిల్లల బరువుకు అనుగుణంగా ఎత్తు, ఎత్తుకు అనుగుణంగా బరువు నమోదు చేస్తున్నారా? పోషకాహార లోపం ఉన్న చిన్నారులను ప్రత్యేకంగా గుర్తించి పర్యవేక్షిస్తున్నారా? అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం నమోదు చేస్తూ తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.
అంగన్వాడి కేంద్రంలో నిల్వ ఉంచిన పౌష్టికాహార పదార్థాలు, బియ్యం, పప్పులు, కూరగాయలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, పిల్లలకు ప్రతిరోజూ తాజా, పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట, పంపిణీ ప్రక్రియలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.
చిన్నారులకు కేవలం పౌష్టికాహారం అందించడం మాత్రమే కాకుండా, ఆటల ద్వారా, బొమ్మల ద్వారా, పాటల ద్వారా విద్యను అందించేలా తరగతులు నిర్వహించాలని అంగన్వాడి టీచర్‌కు సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక నైపుణ్యాలు పెంపొందే విధంగా బోధన కొనసాగించాలని, ప్రతి చిన్నారి అంగన్వాడికి ఆనందంగా వచ్చేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, పోషకాహార కార్యక్రమాల ఫలితాలు ప్రతి చిన్నారికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహారం, పరిశుభ్రత, హాజరు, నమోదు తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ వెంట మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

# పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు బూనిర్వాసితుల పాదయాత్ర...



## ఆర్ ఔ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి....

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29(వార్త వేదిక సూర్య):**
పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భూసేకరణకు గురైన రైతులు, బూనిర్వాసితులు తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం నవాబుపేటలో పాదయాత్ర నిర్వహించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు సాగునీటిని తరలించే ప్రధాన కాల్వ కారుకొండ, రుద్రారం, యాన్మన్ గండ్ల, నవాబుపేట, కామరాం, అమ్మాపూర్ తదితర గ్రామాల మీదుగా వెళ్తుండటంతో భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు కోరారు.
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వాసితులకు గతంలో అమలు చేసిన తరహాలోనే పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు బాధితులకు కూడా ఆర్ ఔ ఆర్ (పునరావాసం, పునర్నిర్మాణం) ప్యాకేజీ అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. యాన్మనగాండ్ల గేట్ నుంచి నవాబుపేట తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించిన రైతులు, మార్గమధ్యలో పాత బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల రైతులతో పాటు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## భీమా ఫేజ్-1 పంప్ హౌస్ నుంచి నీటి విడుదల

### బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే జీఎంఆర్ విమర్శలు..

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29(వార్త వేదిక సూర్య):**
భీమా ఫేజ్-1 ప్రాజెక్టు స్టేజ్-1, స్టేజ్-2 పంప్ హౌస్‌ల నుంచి దిగువకు నీటిని విడుదల చేసిన అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.
పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాకు అదనంగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రాజెక్టుల యాత్రల పేరుతో విహారయాత్రలు చేయడమే తప్ప జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు.
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు, రిజర్వాయర్ల వల్లే ప్రస్తుతం ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగునీరు, తాగునీరు అందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వద్ద నీళ్లు వదిలి పూలు చల్లి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప బీఆర్ఎస్ నాయకులు జిల్లాకు చేసిన మేలు ఏమీ లేదని అన్నారు.
పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలోనూ ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయేనని, ఆనాడు జూరాలను సోర్స్‌గా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రూపకల్పన చేసిందని పేర్కొన్నారు.
పదేళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరోజు కూడా పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించలేదని, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ప్రాజెక్టు పూర్తి కోసం ఒత్తిడి తీసుకురాలేదని విమర్శించారు. 2016లో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయని కూడా వ్యాఖ్యానించారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో స్థానిక శంకర సముద్రం రిజర్వాయర్‌ను కూడా కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు.

## అనారోగ్యంతో ఉన్న అంతయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే జనంపల్లి....

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29(వార్త వేదిక సూర్య ):**
జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి దొడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంతయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారని తెలుసుకుని బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.
ఈ సందర్భంగా అంతయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మెరుగైన వైద్యం పొందాలని ఆకాంక్షించారు. మీకు నేను అండగా ఉంటాను అంటూ మనోధైర్యాన్ని కల్పించారు.
ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చూపిన ఆప్యాయత, ఆత్మీయ పరామర్శపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పాలమూరులో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

### ఉచిత అల్పాహార కేంద్రం, చలివేంద్రాన్ని ప్రారంభించిన మేయర్ గుమ్మల....

**మహబూబ్‌నగర్, జులై 29 (వార్త వేదిక సూర్య ):**



గురుపౌర్ణమి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణం లోని స్టేడియం చౌరస్తా వద్ద “శ్రీ షిరిడీ సాయి బాబా సేవాదళ్ భజన మండలి” ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అల్పాహార కేంద్రం మరియు చలివేంద్రాన్ని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గురుపౌర్ణమి పర్వదినం ఆధ్యాత్మిక చింతనకు, గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేసే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా భక్తులకు ఉచిత అల్పాహారం, తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. నిర్వాహకులు మేయర్‌కు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 71
గురువారం
30, జులై 2026

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ జులై 29 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన చర్యలు అవసరం,జాతీయ రహదారులపై ఆక్రమణలను వెంటనే తొలగించాలి,పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి,

జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాలు,

జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

గత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ప్రతి అంశం పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో సూచించిన పనులు ఏ మేరకు పూర్తయ్యాయో వివరాలు తీసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

నాగర్ కర్నూలు జిల్లా ఐ డి ఓ సి లోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రహదారులపై ఆక్రమణలు, అధిక వేగం, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొంటూ, వాటి నివారణకు దీర్ఘకాలిక కార్యాచరణతో పాటు తక్షణ చర్యలు కూడా చేపట్టాలని, జాతీయ రహదారులపై ఆక్రమణల తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కల్వకుర్తి ప్రాంతం గుండా రెండు జాతీయ రహదారులు వెళు తున్నందున ఆ ప్రాంతంలో రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారుల వెంట అక్రమంగా నిర్మించిన దాబాలు, దుకాణాలు, ఇతర శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. అలాంటి ఆక్రమణలపై ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే తొలగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా దిశా నిర్దేశక బోర్డులు, హెచ్చరిక సూచికలు, ప్రతిబింబించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదకర జంక్షన్ల వద్ద బ్లింకర్ లైట్లు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టాలని తెలిపారు.

జాతీయ రహదారుల అధికారులు గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు తాండ్ర గేట్, తిప్పారెడ్డిపల్లి గేట్, తాండ్ర-- కొండారెడ్డిపల్లి మార్గాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, వేగ నియంత్రణ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇదే తరహా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి సమీప రహదారిపై ఉన్న ఆక్రమణలను విజయవంతంగా తొలగించినందుకు మున్సిపల్ కమిషనర్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇదే విధంగా జిల్లా వ్యాప్తంగా రహదారులను ఆక్రమించిన అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలని సూచించారు.

అచ్చంపేటలో ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు సంత వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో, దీనికి శాశ్వత పరిష్కారం కోసం చేపడుతున్న చర్యలపై కలెక్టర్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్థలంలో నూతన మార్కెట్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని కమిషనర్ వివరించగా, దీనిపై అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

కల్వకుర్తి జాతీయ రహదారి బైపాస్‌పై తగినంత వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాత్రివేళల్లో వెలుతురు లేక ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఈ పనులను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఆర్టీవోను ప్రశ్నించిన కలెక్టర్, అన్ని పాఠశాల బస్సులు రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో నిరంతరం తనిఖీ చేయాలని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.

జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యం అందించేందుకు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల్లో అవగాహన కీలకమని పేర్కొన్న కలెక్టర్, విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలని అన్నారు. ముఖ్యంగా 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, పోటీలు నిర్వహించాలని, విద్యార్థుల ద్వారా కుటుంబ సభ్యులకు కూడా రోడ్డు భద్రత సందేశం చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు.

జాతీయ రహదారులపై అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, వేగ నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల నుంచి నేరుగా జాతీయ రహదారులపైకి వచ్చే వాహనాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయని, అందువల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రహదారి దాటే విధానం, ట్రాఫిక్ నియమాలు, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

సమావేశంలో చర్చించిన ప్రతి అంశాన్ని సంబంధిత శాఖలు నిర్దిష్ట గడువులో అమలు చేయాలని, రోడ్డు భద్రతను జిల్లాలో అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో పని చేస్తేనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు శాఖ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## సరళసాగర్‌కు నీటి విడుదల.

### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29(వార్త వేదిక సూర్య):**

మదనపురం మండలంలోని రామన్‌పాడ్ రిజర్వాయర్ వద్ద ఉన్న సరళసాగర్ ఎత్తిపోతల పథకం నుంచి మోటార్ల ద్వారా సరళసాగర్ ప్రాజెక్టుకు నీటిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) బుధవారం విడుదల చేశారు.

అనంతరం మదనపురం మండలం గోవిందహళ్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వడ్డే రామకృష్ణతో పాటు పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే జీఎంఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో చికిత్స పొందుతున్న బీఎల్ఓ రాములమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29(వార్త వేదిక సూర్య ):**



భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్, బీఎల్ఓ శ్రీమతి రాములమ్మకు బుధవారం ఉదయం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో, విషయం తెలుసుకున్న వెంటనే దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి స్పందించారు. ఆమెను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సుశ్రూష ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

అనంతరం ఆసుపత్రికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్న రాములమ్మను పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెబుతూ, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా రాములమ్మ వైద్య చికిత్స కోసం తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అవసరమైన ప్రతి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రాములమ్మ త్వరగా పూర్తిగా కోలుకుని సాధారణ జీవితంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి:

### బాలానగర్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 29(వార్త వేదిక సూర్య):**




సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం బాలానగర్ గ్రామంలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు ప్రతి బుధవారం చేపడుతున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలానగర్ ఎస్ఐ నరేందర్ రెడ్డి గ్రామస్థులకు సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత పద్ధతులపై అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్పే ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, లోన్ యాప్‌లు, ఫేక్ లింకులు, ఓటీపీలు, కేవైసీ అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు, సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా వచ్చే నకిలీ సందేశాలు, డిజిటల్ అరెస్ట్ వంటి కొత్త తరహా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే తొలి గంట (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమని, వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో పాటు ళిడబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబరక్రైమ్ .గోవ్ .ఇన్ ఠి(ఎచ్ టీ టీ పి ://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబరక్రైమ్ .గోవ్ .ఇన్ ) పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. తక్షణ స్పందన ద్వారా మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని, సైబర్ భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని పోలీసులు ప్రజలకు సూచించారు.



## నవాబుపేటలో ఘనంగా మండల విద్యా సదస్సు....

### విద్యాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం -- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29(వార్త వేదిక సూర్య ):**

నవాబుపేట మండల కేంద్రంలో మండల విద్యాధికారి, మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల విద్యా సదస్సు కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ యాదాద్రి చైర్మన్ ఎం. సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ సురేష్, మండల విద్యాధికారి ఎస్. నాగ్య నాయక్, నవాబుపేట సర్పంచ్ గీతారాణి--సుధాకరాచారి, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

విద్యా రంగం అభివృద్ధికి అవసరమైన చర్యలు, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. అనంతరం విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.

# ఫీజుల బకాయిలు విడుదల చేయాలి

### బీజేపీ యువ మోర్చా...

### నవాబుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంతకాల సేకరణ --

### కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29 (వార్త వేదిక సూర్య):**

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం నవాబుపేట మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీజేపీ యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ సూచనలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో సుమారు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి ప్రభుత్వ వైఖరిని నిరసించారు.

ఈ సందర్భంగా కార్యక్రమం కో-కన్వీనర్ బుడ్డా అంజిబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,



వారి హక్కుల కోసం బీజేపీ యువ మోర్చా నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. అవసరమైతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ నరేష్, ప్రోగ్రామ్ కన్వీనర్ వేణు, కో-కన్వీనర్ కుమార్ నాయక్, గణపతి, నని, రమేష్, శేఖర్, రామకృష్ణాచారి, తన్యం, సత్యనారాయణ, విజయ్ కుమార్, శ్రీధర్, లోకేష్, ఎం. ప్రవీణ్ కుమార్, సత్యం, యాదయ్య, శివ, నరేష్, సంజయ్, యశ్వంత్, జశ్వంత్, బుడ్డో నవీన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పట్టివేత.. ట్రాక్టర్ స్వాధీనం...

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య):**

నవాబుపేట మండలంలోని చౌటపల్లి గ్రామ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్‌ను పోలీసులు బుధవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆదేశాల మేరకు సివిల్ కానిస్టేబుల్ కే.పీ. లోకేష్, హోంగార్డ్ మధుతో కలిసి చౌటపల్లి గ్రామంలో ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆపేందుకు ప్రయత్నించారు. పోలీసులను గమనించిన డ్రైవర్ పరారయ్యే ప్రయత్నం చేయగా వెంటాడి పట్టుకున్నారు. విచారణలో డ్రైవర్ చౌటపల్లి గ్రామానికి చెందిన కూచుర సత్యం (40)గా గుర్తించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా చౌటపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి ఇప్పటూర్‌తో పాటు పరిసర గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు అతడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

పరిశీలనలో రిజిస్ట్రేషన్ నంబర్లు లేని ఎరుపు రంగు మహీంద్రా



575 డీ ఐ ట్రాక్టర్, ట్రాలీలో ఇసుక లోడ్ చేసినట్లు గుర్తించారు. ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని నవాబుపేట పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలపై ఇక నిరంతర పర్యవేక్షణ

### విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం -- అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్.

**మహబూబ్ నగర్ బ్యూరో, జులై 29 (వార్తా వేదిక సూర్య):**

మహబూబ్‌నగర్ జిల్లాను విద్యాభివృద్ధిలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ పాఠశాలలపై ఇకపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవరకద్ర జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, తాను ప్రతిరోజూ స్వయంగా పాఠశాలలను పరిశీలిస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని ప్రతి ఉపాధ్యాయుడు చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ బలరాం, జీహెచ్ఎం రమేష్, ఆర్‌పీలు శ్రీనివాస్ రెడ్డి, పవన్ కుమార్, శంకర్ నాయక్, నాగరాజు, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, రఘువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నాగేశ్వర్ రెడ్డి, డి. అజయ్, శంకర్, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీని సుందరీకరణ చేయడమే ముందున్న లక్ష్యం

**- ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు, జూలై 29 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ సుందరీ కరణ చేయడమే తన ముందున్న లక్షమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మోత్కూరు మున్సిపల్ సాధారణ సమావేశానికి హాజరై అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. 2023 ఎన్నికల ముందు మోత్కూరు రోడ్లన్నీ గుంతల మాయంగా ఉండేవని తాను ఎమ్మెల్యే అయ్యాక తొలి ఏడాదిలోపే స్థానిక పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా, అంగడి బజార్ నుండి పాత బస్టాండ్ వరకు సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. తమ పనితీరు బట్టే మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులకు 9 వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల కాకముందే మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూర య్యాయని, దీనికి పాలకవర్గం ఆమోదం లేకుండా నే అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తేల్చి చెప్పారు.. మున్సిపల్ ఎన్నికల తర్వాత 12 వార్డులు కౌన్సిలర్లు ఆయా కాలనీలో గుంతలు ఉన్న రోడ్లకు,వివిధ పనులను చేపట్టారని,అట్టి పనులకు 20 లక్షల రూపాయలు మున్సిపల్ కౌన్సిల్ లో ఆమోదం తెలిపినట్లు తెలిపారు. ఎల్ ని ఓ ప్రభావం వల్ల రాష్ట్రంలో నీటి ఎద్దటి ఏర్పడిందని, వ్యవసాయా నికి రైతులకు ఇబ్బందులు కాకుండా బిక్కేరు వాగులో వాల్టా చట్టం క్రింద బోర్లు వేయడానికి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ బోర్లు కూడా వేయుటకు అవకాశం ఇస్తున్నమన్నారు. మోత్కూరులో త్వరలో కోర్టు ఏర్పాటు కానున్నదన్నారు.

అదేవిధంగా బిక్కేరు బ్రిడ్జి వెడల్పు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు 80% పూర్తై అసంపూర్తిగా ఉ న్న మున్సిపల్ భవనానికి మరో రెండున్నర కోట్లు కేటాయిస్తే పూర్తికా నున్నదని ,ఆ దిశగా మున్సిపల్ కమిషనర్ ను ప్రతిపాదనలు చేయాలని సూచించినట్లు తెలిపా రు.గత బి.ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బంధు పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు, రావా ల్సిన 3 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో ఫ్రీజి ంగ్ ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని, ఆ నిధు లను విడుదల చేయించేందుకు తాను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ,అవసరమైతే ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తాన ని లబ్ధిదారులు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన నడుస్తోందని, తాను కూడా ప్రజలకు ఇచ్చిన మాట తప్పను,మడమ తిప్పే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, సుల్తాన్ స్వామి, కొండ శోభ, మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య,,బీసు శ్రీకాంత్ గౌడ్, నల్ల మధు యాదవ్, కారు పోతుల వెంకన్న గౌడ్, మెంట రమణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్,మండల అధ్యక్షులు రాచకొండ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం..
# ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో బొల్లారం భిక్షపతి**

**- ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**



**మోటకొండూరు, జూలై 29 (వార్త వేధిక సూర్య):-** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలోని పాఠశాలలో బుధవారం ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభోత్సవం, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమా న్ని అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) బొల్లారం భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన పునాది విద్యను అందించేందుకు ప్రభుత్వం పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టిందని తెలిపారు. అనుభవులైన ఉపాధ్యాయులతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.రఘురామ్ రెడ్డి, సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మధర్ గౌడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి, కాటేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.మంజుల, ఉపాధ్యాయులు శంకర్, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, సీఆర్‌పీలు నరేందర్, సత్తిరెడ్డితో పాటు గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎస్ఐఆర్‌పై బూత్ స్థాయిలో బీజేపీ స్థాయి సమీక్ష

**మోత్కూరు, జూలై 29 ( వార్త వేదిక సూర్య );** సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని, అర్హులైన ఓటర్లను జాబితా నుంచి మిస్ కాకుండా బి ఎల్ ఓ లు అప్రమత్తంగా పనిచేయాలని బాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ కోరారు. బుధవారం మండలంలోని పనకబండ, రాగి బావి,దతప్పగూడెం గ్రామాలలో బూత్ స్థాయి కార్యక్రమాలపై భాజపా మండల కమిటీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లో 1200 మంది ఓటర్లకు మించకుండా జాగ్రత్త తీసుకోవాలని, 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరు నమోదు అయ్యేలా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, గణేష్, రామలింగయ్య, రాధారపు మల్లేశం,గుంటి సతీష్, శ్యామలనరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తా

**- ఎమ్మెల్యే మందుల సామేల్**




**మోత్కూరు, జూలై 29 ( వార్త వేదిక సూర్య ):** మోత్కూరు పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయి స్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మున్సిపల్ సాధా రణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తానని తెలిపారు. పాలకవర్గం ఏర్పడినాడు నుండి నేటి వరకు హార్దిక లాభ లావాదేవీలు సంబంధించిన 1.46 ఖర్చుల వివరాలను కమిషనర్ గోలుకొండ నర్సయ్య వెల్లడించారు. ఇందులో జీతాలకు 55.32 లక్షలు ఎలక్షన్ ఖర్చులు 30.86 జెసిబి డోజర్ 9.23 లక్షలు పారిశుద్ధ్య పరికరముల కొరకు 5.18 లక్షలు పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు నూనె, సబ్బులు పి.పి.ఎం కిట్ల కొరకు 4.26 లక్షలు ఇతర వివిధ ఖర్చుల క్రింద 4200 లక్షలు చెల్లించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల, సుల్తాన్ స్వామి, కొండ శోభ, మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్ గౌడ్, నల్ల మధు యాదవ్, కారుపోతుల వెంకన్న గౌడ్ మెంట రమణ మున్సిపల్ మేనేజర్ షాహా బాజ్, అకౌంటెంట్ మత్స్యగిరి , మహేష్ ,సిబ్బంది నిఖిల్, తదితరులు పాల్గొన్నారు. రసాభాస ..... ఎమ్మెల్యే వెళ్లిపోయిన తర్వాత 15 కోట్ల రూపాయలు నిధులు విషయంలో ఎమ్మెల్యే అనుకూల, వ్యతిరేక కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో చర్చలు నడుస్తుండగా ఓ కౌన్సిలర్ భర్త అందులోకి సమావేశంలోకి వెళ్లి అవహేళనగా మాట్లాడటంతో ఒకరినొకరు కొట్టుకునేదాకా వెళ్లారని సమాచారం.

# రైతులకు సబ్సిడీపై కంది విత్తనాలు




**మోత్కూరు, జూలై 29 ( వార్త వేదిక సూర్య):** శ్రీ రైతులకు సబ్సిడీపై కంది విత్తనాలు పి.ఆర్ జి. 176 అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వద్దేమాన్ కీర్తి తెలిపారు. బుధవారం మండలంలోని పాటిమట్ల రైతు వేదికలో ఎల్ ని నో ప్రభావాలుబిబి ప్రత్యామాయ పంటల ప్రోత్సాహం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లో కంది, కూరగాయలు, పూల పంటలు,ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామాయ పంటలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితులు ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు రైతులు ఆదాయాన్ని సేరికరించుకోవచ్చని వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు జి కళ్యాణి, ఆర్. సింహప్రసాద్, జి సోమప్ప, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ మమత తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్ కాలనీలో డ్రైనేజీ సమస్య పై శాశ్వత పరిష్కారం చేయాలని విజ్ఞప్తి



**భువనగిరి టౌన్ జూలై 29, వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక లో మంగళ వారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా 31వ వార్డు పరిధిలోని బంజా రాహిల్స్ కాలనీలో ప్రధాన రహదారిపై డ్రైనేజీ నీరు పొంగిపొర్లి రోడ్డుపైకి రావడ ంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ఈ సమస్య పై 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్.మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన చైర్మన్ సంబంధిత ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలనీ.ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం. ప్రజల సేవలో ఎల్లప్పుడూ కౌన్సిలర్ తెలిపారు.

# దళిత బంధు రెండో విడత నిధులను తక్షణమే విడుదల చేయాలి

**- మార్కెట్ కమిటీ చైర్మెన్ మహేంద్ర నాథ్**



**మోత్కూరు, జూలై 29 ( వార్త వేదిక సూర్య);** గత బారాస ప్రభుత్వ హాయంలో దళితులకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో రెండో విడత మంజూరైన నిధులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్ డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిధులు గత 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు ఒక్కొక్క లబ్ధిదారునికి 3 లక్షలరూపాయలు మోత్కూరు ,అడ్డగూడూరు మండలాలకు చెందిన 254 లబ్ధిదారులకు విడుదలయ్యాయని, ఈ నిధులను కలెక్టర్ ఖాతాలో ఫ్రీజింగ్ పెట్టడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఏ సంక్షేమ పథకాలకు తాము నోసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిధుల విడుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై తాము ఒత్తిడి చేయడం వల్ల జీవో కూడా విడుదలైందని, నిధులు విడుదలకై రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి, ఎమ్మెల్యే, ఎంపీ,మంత్రులు, కలెక్టర్ లకు వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 471 మంది లబ్ధిదారులకు అప్పటి ప్రభుత్వం విడుదల చేయగా అందులో 254 మంది మోత్కూరు,అడ్డగూడూరు మండలాల చెందిన వారే ఉన్నారని పేర్కొన్నారు. దళిత బంధు నిధులను విడుదల చేయిస్తానని ఎమ్మెల్యే తెలియపర్చడం సంతోషమేనన్నారు.ఈ నిధులపై అనేకసార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని , ఇప్పటికైనా దళితులపైఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఈనిధులను 2,3 నెలలలో విడుదల చేయించాలని కోరారు. అప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాకపోతే హైకోర్టు ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో దళిత బంధు లబ్ధిదారులు దాసరి తిరుమలేష్,బోడ శ్రీనివాస్, బోడ వెంకటయ్య, కూరెళ్ళ రమేష్,చిప్పలపల్లి నరేందర్, సూరారం రాజు,అశోక్, శ్రీను పాల్గొన్నారు.

# అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**చౌటుప్పల్ జులై 29 (వార్తావేదిక సూర్య) :** సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ , మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో

ఆగస్టు 7, 2026న బెంగళూరులో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత, విద్యా మరియు ఉ పాధి అవకాశాల్లో సమానత్వం సాధించేందుకు ఈ మహాసభ ఒక చారిత్రాత్మక వేదికగా నిలవనుందని అన్నారు. దేశంలోని బీసీల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడమే ఈ మహాసభ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల లింగస్వామి విజయలక్ష్మి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస ,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్, గుజ్జఉపసర్పంచ్ ఎలిజాల శీను మహిళా సంఘం అధ్యక్షురాలు చెరకు సత్తమ్మ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దూసరి వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు తెలంగాణ బిక్షం, బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగొని రాజు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మాజీ అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, నారాయణపూర్ వార్డు సభ్యులు పందుల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బద్దుల మురళి, బిజెపి నాయకులు సూరపల్లి శివాజీ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కుమ్మరి సంఘం అధ్యక్షులు, సిల్వేరు సైదులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు మారగొని శంకర్, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు విడం సాయి,అఖిలభారత గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్వి లింగస్వామి, బీసీ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్తబాను, మాజీ వార్డు సభ్యులు శంకర్, బీసీ యూత్ నాయకులు రాజు, మధుసూదనా చారి, గణేష్, లింగస్వామి, యశ్వంత్, రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలిచ్చిన వారికి భూమిని చదును చేయడంలో మాట తప్పిన అధికారులు

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**



**భువనగిరి టౌన్ జూలై 29 (వార్త వేదిక సూర్య) :** సి పి యం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య భవనం లో భూ పోరాట కమిటీ సమావేశం గంధ మల్ల మాతయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ గత సంవత్సరము 700 సర్వే నెంబర్ లో పట్టాలు ఇచ్చిన వారందరూ ఆ స్థలంలో గుడిసెలు వేసుకున్నారు. అధికారులు నెల రోజులలో స్థలాలు చూపిస్తామని హామీ ఇవ్వడంతో అక్కడ గుడిసెలు వేసుకున్న వారంతా తీసివేయడం జరిగింది సంవత్సరం అయినా ఎలాంటి భూమిని చదును చేయకపోవడం మాట తప్పిన అధికారులు అని అన్నారు. వారం రోజులలో భూమిని చదును చేసి ప్లాట్లు చూపిం చడంలో నిర్లక్ష్యం వహిస్తే గుడిసె వాసుల పోరాట కమిటీలో సమా వేశంలో మరల గుడిసెలు వేస్తామని అన్నారు. భువనగిరి పట్టణ ంలోని అనేకమంది నిరుపేదలు ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉ ండి కుటుంబంలో ఎవరైనా మరణించినచో ఇంటిముందు శవాన్ని వెయ్యకుండా స్మశాన వాటికి నేరుగా తీసుకపోవడం జరుగుతుంది చాలా బాధ కలిగిస్తుంది. ఈ పోరాటాన్ని ప్లాట్లు ఇచ్చేంతవరకు దశలవారీగా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్ర మం లో సిపిఐఎం పట్టణ కార్య దర్శి మాయ కృష్ణ సిపిఐఎం పట్టణ కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య వనం రాజు కమిటీ సభ్య డు వలదాస్ అంజయ్య చిం తల శివ కొత్త లక్ష్మయ్య లలిత భూ పోరాట కన్వీనర్ దొడ్డి శంకర్ కో కన్వీనర్ నారకలమ్మ పిట్టల చంద్రశేఖర్ కన్యబోయిన అరుణ స్రవంతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**భువనగిరి టౌన్ జూలై 29, వార్త వేదిక సూర్య :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపుని చ్చారు. మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యు వత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. యువతలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలు, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలు, నైతిక విలువలు, మానవత్వాన్ని పెంపొందించేందుకు ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 8న యాద గిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల సందర్భంగా నిర్వహించే యువజన ప్రదర్శన, బహి రంగ సభకు యువత పెద్ద ఎత్తున హాజరై విజ యవంతం చేయాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో సీపీఐ జిల్లా కార్య దర్శి దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బొలగని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాములు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, జిల్లా కార్యదర్శి మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి నహీం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, అశోక్, గాలయ్య, శేఖర్ రెడ్డి, హరిచంద్ర, జంగమ్మ, చెక్క వెంకటేష్, చిగుళ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

# కే హెచ్ ఆర్ జన్మదిన వేడుకలు: పల్లెర్ల దుర్గామాత ఆలయంలో ప్రవీణ్ ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు (ఎం), జూలై 29 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమాని ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామం లోని శ్రీ దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల హరిదీప్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా సమాజ సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ దుర్గామాతకు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు, గ్రామ ప్రజలకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొప్పుల హరిదీప్ రెడ్డి చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన నాయకత్వం ప్రజలకు ఎంతో బలాన్ని ఇస్తుందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, ముదిరాజ్ సంఘ నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మత్స్యగిరి గుట్ట పైకి దారి నిర్మించాలని తెలంగాణ క్రాంతి దళ్ వినతి



**వలిగొండ: జులై 29 (వార్తా వేదిక సూర్య) :** వలిగొండ మండల పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ దేవస్థానం పైకి వెంకటాపురం వైపు నుండి వెళ్ళే దారి అస్తవ్యస్తంగా తయారు అయ్యింది. వర్షం వస్తే గుంతలలో నీరు చేరి బురద మయంగా అవుతుంది. నిత్యం వేలాది మంది భక్తులు గుట్టకు వెళుతూ వాహనాలు అదుపు తప్పి గాయాల పాలూ అవుతున్నారని ఇట్టి రోడ్ ను వెంటనే యుద్ధప్రాతిపదికన వెయ్యాలని తెలంగాణ క్రాంతి దళ్ జిల్లా నాయకులు జక్కల మత్స్యగిరి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో కొసన మత్స్యగిరి, ఇంజమురి రాము, జక్కల నవీన్, దేశబోయిన మధు, కర్ణెకంటి ఐలయ్య ,జక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

